# ఆత్మ

## (పాత నిబంధన)

**1. దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.** **1వ రోజు**

**ఆదికాండము 1:2**

భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.

ఇది పరిశుద్ధ గ్రంథంలో దేవుని ఆత్మ యొక్క మొదటి ప్రస్తావన. దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. అప్పుడు ఏం జరిగిందో మనకు తెలుసు. భూమి అనేక విషయాలతో నింపబడింది.

మనం యేసును ప్రభువుగా అంగీకరించడానికి ముందు సమయాన్ని ఊహించండి. మనలో చాలామంది లోతుగా ఉన్నాము కానీ లోతుల ఉపరితలంపై చీకటి ఉంది. మనలో చాలా మందికి అల్పులమని, అభద్రత భావన మరియు శూన్యత్వంగా అనిపించింది.

దేవుని ఆత్మ మనలను చూచి అనేక విషయాలతో మనలను నింపెను. దేవుని ఆత్మకు ఇది మంచిదిగా తోచింది, మనకు మంచిదిగా తోచింది.

**అప్లికేషన్**

మన జీవితంలో దేవుని మొదటి స్థానంలో ఉంచడం ప్రారంభించి, అనుసరించడం ప్రారంభించిన సంఘటనలను గుర్తుంచుకోండి. దాని ద్వారా దేవుణ్ణి స్తుతించండి.

**2. ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు.** **2వ రోజు**

**ఆదికాండము 6:3,5-6**

3. అప్పుడు యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములో నరమాత్రులై యున్నారు; అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను.

5. నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి

6. తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.

ఇది పరిశుద్ధ గ్రంథంలో దేవుని ఆత్మ యొక్క రెండవ ప్రస్తావన. కానీ సందర్భం పూర్తి భిన్నంగా ఉంది. ఇప్పుడు భూమి అనేక విషయాలతో నింపబడింది కానీ దేవుడు తన హృదయములో నొచ్చుకొనెను. దేవుడు భూమి నుండి ప్రతిదీ తొలగించాలని కోరుకున్నాడు కానీ ప్రతి వాటిలో ఒక జంటను మరియు ఒక కుటుంబాన్ని విడిచిపెట్టాలనుకొన్నాడు .

నరుల చెడుతనము భూమిమీద గొప్పది అయ్యెను.  వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదయ్యెను.

యేసును అనుసరించిన తర్వాత మనం ఈరోజు ఎలా ఉన్నాం. మీరు 6 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాలు లేదా 25 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు అనుసరిస్తూ ఉండవచ్చు, ఈ రోజు మన హృదయం ఎలా ఉంది. దేవుడు మంచి అనుభూతి చెందుతాడా లేక తన హృదయములో నొచ్చుకొంటాడా? దేవుడు మనలో నింపిన విషయాలని తీసివేయాలనుకుంటున్నారా? అతను ఒక జంటను విడిచిపెడతాడు, దాని నుండి మనం దేవునితో మన సంబంధాన్ని పెంచుకోవచ్చు.

**<u>అప్లికేషన్</u>**

మనం ఆయనను వెంబడించినప్పుడు దేవుడు మనలో నింపిన అన్ని విషయాల గురించి మనం ఆలోచిద్దాం. డు మనం వాటిని ఎలా ఉపయోగించుకుంటున్నాం? దేవునితో సంభాషించండి.

---

**3. ఇతనివంటి మనుష్యుని కనుగొనగలమా?** **3వ రోజు**

---

**<u>ఆదికాండము 41:38-40</u>**

38. అతడు తన సేవకులను చూచి ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా అని యనెను.

39. మరియు ఫరో - దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేక జ్ఞానములు గలవారెవరును లేరు.

40. నీవు నా యింటికి అధికారివై యుండవలెను, నా ప్రజలందరు నీకు విధేయులై యుందురు; సింహాసన విషయములో మాత్రమే నేను నీకంటె పైవాడనై యుందునని యోసేపుతో చెప్పెను.

మన దేవుని గురించి అంతగా తెలియని వ్యక్తి యోసేపుకు దేవుని ఆత్మ ఉందని ధృవీకరిస్తున్నాడు. యోసేపులో ప్రత్యేకత ఏమిటి? వివేచన మరియు తెలివి. యోసేపు వీటికి ఘనత అంత దేవునికే ఇచ్చారు. మునుపటి వాక్యాలలో యోసేపు ఫరోతో చెప్పిన ఈ క్రింది మాటల గురించి మనం ఆలోచిద్దాం.

- దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు తెలియచేసెను. (25వ వాక్యము)
- దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను. (28వ వాక్యము)
- ఈ కార్యము దేవునివలన నిర్ణయింపబడియున్నది. ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును. ( 32వ వాక్యము)

దేవుడు మనల్ని కూడా వివేచనాపరులుగా, జ్ఞానవంతులుగా ఉండేలా చేసాడు. మనము వీటికి ఘనత దేవునికే ఇస్తున్నామా? మన సంభాషణలలో "దేవుడు" అనే పదాన్ని మనం ఎంతగా ఉపయోగిస్తాము.

**<u>అప్లికేషన్</u>**

యోసేపు లాగా దేవుడు మనల్ని శక్తివంతంగా ఉపయోగించుకున్న కొన్ని పరిస్థితుల గురించి ఆలోచిద్దాం మరియు ఎవరైనా మనల్ని దేవుని పురుషుడు/స్త్రీగా గుర్తించారు.

**4. దేవుని ఆత్మ పూర్ణునిగా** **4వ రోజు**

**నిర్గమకాండము 31:1-2,5**

1. మరియు యెహోవా మోషేతో ఇట్లనెను

2. చూడుము; నేను యూదా గోత్రములో హూరు మనుమడును ఊరు కుమారుడునైన బెసలేలు అను పేరుగల వానిని పిలిచితిని.

5. సమస్త విధములైన పనులను చేయుటకును జ్ఞానవిద్యా వివేకములును సమస్తమైన పనుల నేర్పును వానికి కలుగునట్లు వానిని దేవుని ఆత్మ పూర్ణునిగా చేసియున్నాను.

"దేవుని ఆత్మ పూర్ణునిగా" పరిశుద్ధ గ్రంథంలో ప్రస్తావించబడిన మొదటి వ్యక్తి.

- ఎవరు ప్రస్తావించారు? దేవుడే
- ఇంకా ఏమి ప్రస్తావించబడింది? సమస్త విధములైన పనులను చేయుటకును జ్ఞానవిద్యా వివేకములును సమస్తమైన పనుల నేర్పును వానికి కలుగునట్లు వానిని దేవుని ఆత్మ పూర్ణునిగా చేసియున్నాను.

అది మన విషయంలో కూడా నిజమేనా? దేవుడు మనలను తన ఆత్మతో మాత్రమే కాకుండా జ్ఞానముతో, తన రాజ్యాన్ని నిర్మించడానికి అవసరమైన అవగాహన మరియు నిర్దిష్ట నైపుణ్యాలతో నింపాడు.

ఆ నైపుణ్యాలతో బెసలేలు అద్భుతమైన పని చేశాడని మనం ఖచ్చితంగా చెప్పవచ్చు. ఒకవేళ అతను చేయకపోతే? దేవుడు తన ప్రణాళికను అమలు చేయడానికి మరొక వ్యక్తిని ఎన్నుకొని ఆ వ్యక్తికి ఆ నైపుణ్యాలను బదిలీ చేసి ఉండవచ్చు.

దేవుడు తన రాజ్యాన్ని నిర్మించడానికి మనలో నింపిన నైపుణ్యాలను మనం ఎలా ఉపయోగిస్తున్నాము? దేవునికి మహిమ తీసుకురావడానికి వాటిని ఉపయోగించడంలో మనం బిజీగా ఉన్నామా లేక దేవుని రాజ్యం కోసం మనకు సమయం లేనంతగా ఇహ లోక రాజ్యంలో మనం చాలా బిజీగా ఉన్నామా?

**అప్లికేషన్**

మనం మన ఆత్మసంబంధమైన వరము లను అందరి మంచి కోసం ఉపయోగిస్తున్నామా? దీన్ని మరింత ఎక్కువగా చేయాలని నిర్ణయించుకోండి మరియు దేవుని రాజ్యాన్ని నిర్మించడానికి మిమ్మల్ని మీరు అప్పగించుకోండి.

**5. జనుల భారాన్ని పంచుకోవడానికి ఆత్మ సహాయం చేస్తుంది** **5వ రోజు**

**సంఖ్యాకాండము 11:16-17**

16. అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను జనులకు పెద్దలనియు అధిపతులనియు నీవెరిగిన ఇశ్రాయేలీయుల పెద్దలలోనుండి డెబ్బదిమంది మనుష్యులను నాయొద్దకు పోగుచేసి ప్రత్యక్షపు గుడారమునకు వారిని తోడుకొని రమ్ము. అక్కడ వారు నీతోకూడ నిలువబడవలెను.

17. నేను దిగి అక్కడ నీతో మాటలాడెదను. మరియు నీమీద వచ్చిన ఆత్మలో పాలు వారిమీద ఉంచెదను; ఈ జనుల భారమును నీవు ఒంటిగా మోయకుండునట్లు వారు దానిలో నొక పాలు నీతోకూడ భరింపవలెను.

మునుపటి వాక్యాలు మోషే మనస్సు గురించి మాట్లాడుతున్నాయి.
14. ఈ సమస్త ప్రజలను ఒంటిగా మోయ నావలన కాదు; అది నేను భరింపలేని భారము; నీవు నాకిట్లు చేయదలచిన యెడల నన్ను చంపుము.15. నామీద నీ కటాక్షము వచ్చిన యెడల నేను నా బాధను చూడకుండునట్లు నన్ను చంపుము.(14-15 వాక్యములు)

నిస్పృహ కు లోవన్తం నిజం. కాని దేవుడు కూడా నిజం. ఆందోళన నిజమే కాని నిరీక్షణ కూడా అంతే నిజం. మనకు అత్యవసరమైనప్పుడు దేవుడు మనలను బలపరుస్తాడు.

వారు దేవుని ఆత్మతో నిండిన తర్వాత వారు ఏమి చేస్తారు. వారు జనుల భారాన్ని పంచుకుంటారు. జనుల భారాన్ని మనం ఎంత పంచుకుంటున్నాం?

**<u>అప్లికేషన్</u>**

భారంగా ఉన్న వ్యక్తులతో కొంత సమయం గడపండి మరియు వారిని ప్రోత్సహించండి.

---

**6. వారి మీదను ఆత్మ నిలిచినప్పుడు వారు ప్రవచించిరి. 6వ రోజు**

---

**<u>సంఖ్యాకాండము 11:25-26</u>**

25. యెహోవా మేఘములో దిగి అతనితో మాటలాడి అతని మీద వచ్చిన ఆత్మలో పాలు ఆ డెబ్బదిమంది పెద్దలమీద ఉంచెను; కావున ఆ ఆత్మ వారిమీద నిలిచినప్పుడు వారు ప్రవచించిరి గాని మరల ప్రవచింపలేదు.
26. ఆ మనుష్యులలో నిద్దరు పాళెములో నిలిచియుండిరి; వారిలో ఒకనిపేరు ఎల్దాదు, రెండవ వానిపేరు మేదాదు; వారి మీదను ఆత్మ నిలిచియుండెను; వారు వ్రాయబడినవారి లోను ఉండియు వారు గుడారమునకు వెళ్లక తమ పాళెములోనే ప్రవచించిరి.

దేవుడు ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు, మనం సమావేశానికి హాజరైనా లేకపోయినా ఆయన దానిని చేస్తాడు. మనం నాయకులుగా లేక సలహాదారులుగా లేక సంరక్షకులుగా....... జాబితాలో చేర్చబడినప్పుడు దేవుడు తన వాక్యాన్ని (ప్రవచన) బోధించడానికి మనకు సహాయం చేస్తాడు.

ఆసక్తికరంగా మనం దానిని చదవవచ్చు "దేవుడు మోషేపై ఉన్న ఆత్మ యొక్క కొంత శక్తిని తీసుకొని డెబ్బై మంది పెద్దలపై ఉంచాడు." ఆత్మ ద్వారా నడిపించబడే దేవుని పురుషులు మరియు స్త్రీల చుట్టూ ఉండటం ఎంత గొప్పది. ఆ ఆత్మ శక్తితో దేవుడు మనలను నడిపింప చేసే గొప్ప అవకాశాలు ఉన్నాయి.

**<u>అప్లికేషన్</u>**

మీ జీవితంలో మోషే వంటివారు ఎవరు? అతనితో సమయం గడపండి మరియు అతని/ఆమె జీవితాన్ని వినండి.

## 7. యెహోవా తన ఆత్మను ప్రజలందరిమీద ఉంచును గాక 7వ రోజు

**సంఖ్యాకాండము 11:27-29**

27. అప్పుడు ఒక ¸యౌవనుడు మోషే యొద్దకు పరుగెత్తి వచ్చి ఎల్దాదు మేదాదులు పాళెములో ప్రవచించుచున్నారని చెప్పగా
28. మోషే ఏర్పరచు కొనినవారిలో నూను కుమారుడును మోషేకు పరిచార కుడునైన యెహోషువ మోషే నా ప్రభువా, వారిని నిషేధింపుమని చెప్పెను.
29. అందుకు మోషే నా నిమిత్తము నీకు రోషము వచ్చెనా? యెహోవా ప్రజలందరును ప్రవక్తలగునట్లు యెహోవా తన ఆత్మను వారిమీద ఉంచును గాక అని అతనితో అనెను.

కొన్నిసార్లు మన ఉత్సాహంలో (యెహోషువ లాగా) కొన్ని వ్యవస్థలను అనుసరించని వ్యక్తులను దేవుడు ఉపయోగించడం మనకు నచ్చకపోవచ్చు. వాళ్ళు ఏదైనా మంచి చేయడాన్ని కూడా ఆపివేయాలని మనం దేవుడిని కోరుకొని ఉండవచ్చు. కానీ మోషే దీనికి భిన్నంగా వ్యవహరించాడు.

ప్రతి ఒక్కరూ ప్రవక్తలు కావాలని మోషే కోరుకున్నాడు మరియు దేవుడు అందరినీ ఉపయోగించుకోవాలనుకున్నాడు. ఈ రోజు మనం ఎలా ఉన్నాం? శిష్యునిగా మన కోరిక ఏమిటి? నాయకునిగా లేక సంరక్షకులుగా మన కోరిక ఏమిటి? దేవుడు ఎన్నుకున్న వారందరినీ ఒకే ఆత్మతో నింపాడని మనం నమ్ముతున్నామా?

**అప్లికేషన్**

మన ఉత్సాహంలో మనం కొన్ని తప్పుడు కదలికలు చేసిన సమయాల గురించి ఆలోచిద్దాం. అతని దయ మరియు కరుణకు దేవునికి ధన్యవాదాలు తెలపండి.

## 8. (భిన్నమైన) మంచి మనస్సు కలిగి 8వ రోజు

**సంఖ్యాకాండము 14:20-24**

20. యెహోవా నీ మాటచొప్పున నేను క్షమించియున్నాను.
21. అయితే నా జీవముతోడు, భూమి అంతయు యెహోవా మహిమతో నిండుకొనియుండును.
22. నేను ఐగుప్తులోను అరణ్యము లోను చేసిన సూచక క్రియలను నా మహిమను చూచిన యీ మనుష్యులందరు ఈ పది మారులు నా మాట వినక నన్ను పరిశోధించిరి.
23. కాగా వారి పితరులకు ప్రమాణ పూర్వకముగా నేనిచ్చిన దేశమును వారు చూడనే చూడరు; నన్ను అలక్ష్యము చేసినవారిలో ఎవరును దానిని చూడరు.
24. నా సేవకుడైన కాలేబు మంచి మనస్సు కలిగి పూర్ణమనస్సుతో నన్ను అనుసరించిన హేతువుచేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను.

వారిలో ఎవరును కాదు కానీ మీరు చేయగలరు! ఈ ప్రకటన ఎంత బలంగా ఉంది? అది 6,00,000 మంది పురుషులలో ఒకరా? కాలేబుకు (భిన్నమైన) మంచి మనస్సు కలిగి పూర్ణమనస్సుతో ఆయనను అనుసరించాడని దేవుడు స్వయంగా చెప్పాడు.

తన చుట్టూ ఉన్న ప్రపంచం ఎప్పుడూ ఫిర్యాదులు చేస్తూ, గుసగుసలాడుతూ ఉంటే కాలేబ్‌కు ఒంటరిగా ఎలాంటి కష్టాలు పడాల్సి వచ్చింది?

ప్రపంచం చెడ్డదని మనం ఎంత త్వరగా చెప్పగలం? మనం దేవుని హృదయపూర్వకంగా అనుసరిస్తూ విభిన్నంగా జీవిస్తున్నామా? మనం ఈ లోక మర్యాదను అనుసరిస్తున్నామా లేక మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుచున్నామా (రోమీయులకు 12: 2)

**<u>అప్లికేషన్</u>**

వివాహ ప్రమాణాన్ని దేవుడికి చెప్పుకుందాం . ________ అను నేను , నిన్ను నా ప్రభువు మరియు రక్షకునిగా అంగీకరిస్తున్నాను, ఎలాంటి సమయాల్లోనూ నీ చేయి విడవకుండా మేలులో, కీడులో, కలిమిలో, లేమిలో, ఆరోగ్యంలో, వ్యాధి బాధల్లోనూ నిన్ను ప్రేమించి, సంరక్షిస్తాను మరియు మరణం వరకు నిన్ను అనుసరిస్తాను.

---

**9. ఆత్మ శాపాన్ని ఆశీర్వాదంగా మార్చింది. 9వ రోజు**

---

**<u>సంఖ్యాకాండము 24:1-2,10</u>**

1. ఇశ్రాయేలీయులను దీవించుట యెహోవా దృష్టికి మంచిదని బిలాము తెలిసికొనినప్పుడు అతడు మునుపటి వలె శకునములను చూచుటకు వెళ్లక అరణ్యమువైపు తన ముఖమును త్రిప్పుకొనెను.

2. బిలాము కన్నులెత్తి ఇశ్రా యేలీయులు తమ తమ గోత్రముల చొప్పున దిగియుండుట చూచినప్పుడు దేవుని ఆత్మ అతనిమీదికి వచ్చెను

10. అప్పుడు బాలాకు కోపము బిలాముమీద మండెను గనుక అతడు తన చేతులు చరుచుకొని బిలాముతోనా శత్రువులను శపించుటకు నిన్ను పిలిపించితిని కాని నీవు ఈ ముమ్మారు వారిని పూర్తిగా దీవించితివి.

కొన్నిసార్లు తెర వెనుక దేవుడు ఏమి చేస్తాడో మనకు ఎప్పటికీ తెలియదు లేదా అర్థం చేసుకోలేము. దేవుడు ఆశీర్వదించాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆయన ఎవరినైనా, ఎక్కడైనా, ఎలాంటి పరిస్థితినైనా ఉపయోగించి ఆశీర్వదించవచ్చు. దేవుడు చేయాలనుకున్నది చేయకుండా ఏదీ ఆపలేదు.

ఇక్కడ ఊహించుకోండి. బాలాకు దేవుని ప్రజలు శపించేలా అన్ని ఏర్పాట్లు చేశాడు. ఆత్మ శాపాన్ని ఆశీర్వాదంగా మార్చింది.

దేవుడు మనలను ఆశీర్వదించడానికి సంతోషిస్తాడా అనేది మనం అడగవలసిన ప్రశ్న. దృశ్యాన్ని ఊహించుకోండి, "బాలాకు తన చేతులు చరుచుకొని"

**<u>అప్లికేషన్</u>**

మనం ఇలాంటి పరిస్థితి ఏదైనా ఎదుర్కొన్నామా.. ఎవరైనా మమ్మల్ని శపించాలని లేదా ఉచ్చులో ఇరికించాలని అనుకున్నారు కాని దేవుడు మమ్మల్ని రక్షించాడు / ఆశీర్వదించాడు.అతని ప్రేమ, శక్తి మరియు సమయానికి దేవునికి ధన్యవాదాలు తెలపండి.

## 10. నాయకత్వం యొక్క ఆత్మ 10వ రోజు

**సంఖ్యాకాండము 27:18-20**

18. అందుకు యెహోవా మోషేతో ఇట్లనెనునూను కుమారుడైన యెహోషువ ఆత్మను పొందినవాడు. నీవు అతని తీసికొని అతనిమీద నీ చెయ్యియుంచి

19. యాజకుడగు ఎలియాజరు ఎదుటను సర్వసమాజము ఎదుటను అతని నిలువబెట్టి వారి కన్నుల యెదుట అతనికి ఆజ్ఞ యిమ్ము;

20. ఇశ్రాయేలీయుల సర్వ సమాజము అతని మాట వినునట్లు అతని మీద నీ ఘనతలో కొంత ఉంచుము.

నాయకత్వం గురించి ఆలోచిస్తే. మోషే అద్భుతమైన నాయకుడు.6,00,000 కంటే ఎక్కువ మంది వ్యక్తులకు నాయకత్వం వహించారు. అతను ఎలా చేయగలడో మనం ఊహించలేము. స్పష్టంగా, దేవుడు వారిని శక్తివంతంగా నడిపించాడు.

ఇప్పుడు మోషే తర్వాత ఎవరైనా ఈ స్థానాన్ని నింపాలి. దేవుడు దానిని యెహోషువాకు అప్పగించడం ఇక్కడ మనం చూస్తాము. దేవుడు చెప్పాడు, "నాయకత్వ స్ఫూర్తి ఉన్న వ్యక్తి". దీనికి ముందు, ప్రజలు యెహోషువా ఎల్లప్పుడూ మోషేతో ఉండటం మరియు అతనికి సహాయం చేయడం చూశారు. కాబట్టి ఎక్కువగా, మునుపటి నాయకుడిని అనుసరించే నాయకుడే తదుపరి నాయకుడు.

నాయకత్వం అనేది ఆఫీసులో, సంఘములో మాత్రమే కాదు... ఇంట్లో కూడా ఉంటుంది. ప్రతి తండ్రి / తల్లి / పెద్ద ... ఒక నాయకుడు. పిల్లలు లేదా యువకులు పెద్దవారిని నాయకులుగా చూస్తారు మరియు సహాయం చేయాలని మరియు అనుకరించాలని కోరుకుంటారు.

**అప్లికేషన్**

ఇంట్లో, పరిచర్యలో, ఆఫీసులో నాయకుడిగా మనం ఎంత బాగావున్నాము...? దేవుని పట్ల మనకున్న నిబద్ధత వల్ల మనవైపు చూడగలిగే వ్యక్తులు ఉన్నారా?

## 11. ఆత్మ యొక్క శక్తి 11వ రోజు

**న్యాయాధిపతులు 3:9-11**

9 ఇశ్రాయేలీయులు యెహోవాకు మొఱ్ఱపెట్టగా యెహోవా కాలేబు తమ్ముడైన కనజుయొక్క కుమారుడగు ఒత్నీయేలును రక్షకునిగా ఇశ్రాయేలీయులకొరకు నియమించి వారిని రక్షించెను.

10 యెహోవా ఆత్మ అతని మీదికి వచ్చెను గనుక అతడు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై యుద్ధమునకు బయలుదేరగా యెహోవా అరామ్నహరాయిము రాజైన కూషన్రిషాతాయిమును అతనిచేతికప్పగించెను, అతడు కూషన్రిషాతాయిమును జయించెను.

11 అప్పుడు నలువది సంవత్సరములు దేశము నెమ్మదిపొందెను. అటుతరువాత కనజు కుమారుడైన ఒత్నీయేలు మృతినొందెను.

న్యాయాధిపతుల గ్రంథము ఒత్నీయేలు  నుండి గొప్ప మార్గంలో ఆత్మ యొక్క శక్తిని ప్రదర్శిస్తుంది. ప్రభువు ఆత్మ గిద్యోను (6:34), యెఫ్తా (11:29), సమ్సోను  (14:6) మీదికి వచ్చింది.

వారిలో చాలా మందిలో సాధారణ విషయం ఏమిటి?

- యుద్ధాలు చేసి ఇజ్రాయెల్‌ను విడిపించారు.
- భూమి శాంతిని పొందింది

నిస్సహాయ పరిస్థితిని ప్రశాంతమైన పరిస్థితిగా మార్చడానికి దేవుడు మనల్ని ఉపయోగించగలడు. సింహాన్ని చీల్చడానికి పరమాత్మ మనకు సహాయపడగలడు.

**<u>అప్లికేషన్</u>**

దేవుడు మిమ్మల్ని/కుటుంబాన్ని విడిపించిన లేదా ఇతరులను విడిపించడానికి మీకు సహాయం చేసిన సమయాలను గుర్తుంచుకోండి, ఆయన చేసిన ప్రతిదానికీ దేవుణ్ణి స్తుతించండి.

---

**12. పరమాత్మ మిమ్మల్ని వేరొక వ్యక్తిగా మారుస్తుంది** **12వ రోజు**

---

**<u>1 సమూయేలు 10:6-7</u>**

6యెహోవా ఆత్మ నీమీదికి బలముగా దిగివచ్చును; నీవు వారితో కలిసి ప్రకటన చేయుచుండగా నీకు క్రొత్త మనస్సువచ్చును.
7దేవుడు నీకు తోడుగానుండును గనుక ఈ సూచనలు నీకు సంభవించిన తరువాత నీకు మంచిదని తోచినదాని చేయుము.

"దేవుడు నీకు తోడుగా ఉన్నాడు గనుక ని చేతికి ఏది దొరికితే అది చేయి" అని ఎవరో శక్తివంతమైన వ్యక్తి మనతో ఇలా అంటారని ఊహించండి.అదే సమూయేలు సౌలుకు చెప్పాడు.కాని షరతులు వర్తిస్తాయి.

ఈ సంకేతాలు నెరవేరిన తర్వాత, ఏదైనా చేయండి...ఆ సంకేతాలలో మీరు ప్రవచిస్తారు మరియు మీరు వేరే వ్యక్తిగా మార్చబడతారు.

అదే వాగ్దానం కీర్తన 1: 3లో మనకు ఇవ్వబడింది, 3అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును అతడు చేయునదంతయు సఫలమగును.

**<u>అప్లికేషన్</u>**

1వ కీర్తనను ధ్యానించండి.

---

**13. ప్రభువు ఆత్మ వెళ్ళిపోయింది** **13వ రోజు**

---

**<u>1 సమూయేలు 16:14-16</u>**

14 యెహోవా ఆత్మ సౌలును విడిచిపోయి యెహోవా యొద్దనుండి దురాత్మయొకటి వచ్చి అతని వెరపింపగా
15 సౌలు సేవకులు–దేవునియొద్దనుండి వచ్చిన దురాత్మయొకటి నిన్ను వెరపించియున్నది;

16 మా యేలినవాడవైన నీవు ఆజ్ఞ ఇమ్ము, నీ దాసులమైన మేము సిద్ధముగా నున్నాము. సితారా చమత్కారముగా వాయింపగల యొకని విచారించుటకై మాకు సెలవిమ్ము దేవుని యొద్దనుండి దురాత్మ వచ్చి నిన్ను పెట్టినప్పుడెల్ల అతడు సితారా చేతపట్టుకొని వాయించుటచేత నీవు బాగుపడుదువని అతనితో ననిరి.

"ప్రభువు యొక్క ఆత్మ వెళ్ళిపోయింది" అని వినడానికి ప్రోత్సాహకరమైన ప్రకటన కాదు.దానికి తోడు ప్రభువు నుండి వచ్చిన ఒక దుష్టాత్మ అతనిని హింసించింది.

పరిచారకులు సౌలుతో చెప్పిన ఈ మాట గురించి మనం ఆలోచిద్దాం, “చూడండి, దేవుని నుండి వచ్చిన ఒక దురాత్మ నిన్ను హింసిస్తోంది”.సౌలు సేవకులకు ఇది స్పష్టంగా కనిపించింది, కానీ సౌలుకు అది స్పష్టంగా కనిపించడం లేదు.తరచుగా మన ఆధ్యాత్మిక స్థితి మనకంటే ఇతరులకు చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

సౌలు మంచి అనుభూతి చెందడానికి వీణ వాయించమని వారు సూచించారు.మనం పీడించబడినప్పుడు, కొన్ని పాటలు పాడటం లేదా వినడం మంచిది.పాటలు మన అంతరంగంతో శక్తివంతంగా సంభాషిస్తాయి.

**అప్లికేషన్**

మీకు ఇష్టమైన కొన్ని పాటలను పాడండి.

## 14. ఆత్మ యోధులను ఆరాధకులుగా మార్చింది — 14వ రోజు

**1 సమూయేలు 19:19-21,23**

19 దావీదు రామాదగ్గర నాయోతులో ఉన్నాడని సౌలునకు వర్తమానము రాగా

20 దావీదును పట్టుకొనుటకై సౌలు దూతలను పంపెను; వీరు వచ్చి ప్రవక్తలు సమాజముగా కూడుకొని ప్రకటించుటయు, సమూయేలు వారిమీద నాయకుడుగా నిలుచుటయు చూడగా దేవుని ఆత్మ సౌలు పంపిన దూతలమీదికి వచ్చెను గనుక వారును ప్రకటింప నారంభించిరి.

21 ఈ సంగతి సౌలునకు వినబడినప్పుడు అతడు వేరు దూతలను పంపెనుగాని వారును అటువలెనే ప్రకటించుచుండిరి. సౌలు మూడవసారి దూతలను పంపెనుగాని వారును ప్రకటించుచుండిరి.

23 అతడు రామా దగ్గరనున్న నాయోతునకు రాగా దేవుని ఆత్మ అతని మీదికి వచ్చెను గనుక అతడు ప్రయాణము చేయుచు రామాదగ్గరనున్న నాయోతునకు వచ్చువరకు ప్రకటించుచుండెను,

ఇది పరిశుద్ధాత్మ యొక్క అసాధారణమైన పని - దేవుని అన్వేషించని, ఆత్మతో నిండి ఉండటానికి ఇష్టపడని మానవులపైకి రావడం.దావీదును రక్షించడానికి దేవుడు ఇలా చేశాడు, దావీదును పట్టుకోవడానికి వచ్చిన వారిని "నిరాయుధులను" చేసే ఆయన మార్గమిది."ప్రవచనం" అని అనువదించబడిన హెబ్రీ పదానికి "పాటలు పాడడం, దేవుణ్ణి స్తుతించడం" అని అర్థం, అలాగే "సంఘటనలను ముందు చెప్పడం".

దేవుడు దావీదును సమూయేలును రక్షించాడు, సైన్యాన్ని పంపడం ద్వారా కాదు, యోధులను ఆరాధకులుగా మార్చడానికి పరిశుద్ధాత్మను పంపించాడు."4మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి."(2 కొరిం. 10:4)

**<u>అప్లికేషన్</u>**

నేడు మన ఆరాధన ఎలా ఉంది? మన ఆరాధనలో ఏమి మెరుగుపరచబడాలి లేదా మనం దానిని ఎలా ఉన్నతంగా తీసుకోవచ్చు?

---

**15. ఆత్మ బోధిస్తుంది మరియు హెచ్చరిస్తుంది** **15వ రోజు**

---

**<u>నెహెమ్యా 9:20,30</u>**

20 వారికి బోధించుటకు నీ యుపకారాత్మను దయ చేసితివి, నీ విచ్చిన మన్నాను ఇయ్యక మానలేదు; వారి దాహమునకు ఉదకమిచ్చితివి.

30 నీవు అనేక సంవత్సరములు వారిని ఓర్చి, నీ ప్రవక్తలద్వారా నీ ఆత్మచేత వారిమీద సాక్ష్యము పలికితివిగాని వారు వినక పోయిరి; కాగా నీవు ఆయా దేశములలోనున్న జనులచేతికి వారిని అప్పగించితివి.

• v22 - దేవుడు తన ప్రజలకు తన మంచితనాన్ని చూపించడంతో మరియు దేవుని ప్రజలు ఆశీర్వదించబడడంతో చక్రం ప్రారంభమవుతుంది.

• v26 - అప్పుడు, ఓదార్పు మరియు సమృద్ధి సమయంలో, దేవుని ప్రజలు ఆయన నుండి మరలారు.

• v27 - అప్పుడు, దేవుడు దిద్దుబాటును తీసుకువస్తాడు – తన ప్రజలకు “మేల్కొలుపు పిలుపు”.

• v27 - తత్ఫలితంగా, దేవుని ప్రజలు ఆయన వైపు తిరిగిపోతారు.

• v28 - అప్పుడు ఆశీర్వదించబడి, తృప్తి చెంది, దేవుని ప్రజలు తిరిగి ఆయన నుండి వెనుదిరిగారు, మరియు చక్రం కొనసాగుతుంది.

V31 - చక్రం కొనసాగుతున్నప్పుడు, ప్రతి చక్రం యొక్క కదలికలు మరింత లోతుగా మారతాయి - కానీ దేవుడు మారడు.

**<u>అప్లికేషన్</u>**

నెహెమ్యా 9వ అధ్యాయాన్ని ధ్యానించండి మరియు ఆత్మ ఎలా ఉపదేశిస్తుంది మరియు హెచ్చరిస్తుంది మరియు దేవుడు తన ప్రేమ ఒడంబడికను ఎలా ఉంచుకుంటాడో అర్థం చేసుకోండి.

---

**16. దేవుని ఆత్మ మనల్ని సృష్టించింది** **16వ రోజు**

---

**<u>యోబు 33:3-6</u>**

3నామాటలు నా హృదయ యథార్థతను తెలుపుచున్నవి నా పెదవులు జ్ఞానమును యథార్థముగా పలుకును.

4 దేవుని ఆత్మ నన్ను సృజించెనుసర్వశక్తునియొక్క శ్వాసము నాకు జీవమిచ్చెను

5 నీ చేతనైనయెడల నాకుత్తరమిమ్ము నా యెదుట నీ వాదము సిద్ధపరచుకొనుము వ్యాజ్యె మాడుము.

6 దేవునియెడల నేనును నీవంటివాడను నేనును జిగటమంటితో చేయబడినవాడనే

ఇవి యోబుతో ఎలీహు చెప్పిన మాటలు.దేవుని యెదుట తాను యోబుకు సమర్థవంతమైన ప్రతినిధిగా ఉండగలనని అతడు విశ్వసించి ఉండవచ్చు.ఇది చెప్పుకోదగిన ఉపన్యాసం ఎందుకంటే ఇది బాధ యొక్క ఉద్దేశ్యం గురించి ఒక కొత్త అంతర్దృష్టిని చర్చలో ప్రవేశపెడుతుంది.

అతని పాపాలకు దేవుడు అతనిని శిక్షిస్తున్నాడనడానికి అతని బాధలే రుజువు అని యోబు స్నేహితులు వాదించారు, అయితే ఎలీహు ఇప్పుడు మనల్ని పాపం చేయకుండా ఉండేందుకు కొన్నిసార్లు దేవుడు బాధలు పడేందుకు అనుమతిస్తాడని వాదించాడు.మరో మాటలో చెప్పాలంటే, బాధ నివారణ కావచ్చు మరియు శిక్ష కాదు.అంతిమంగా, దేవుని ఆత్మ మనలను సృష్టించింది.

V28 కూపములోనికి దిగిపోకుండ నా ప్రాణమును ఆయన విమోచించియున్నాడు నా జీవము వెలుగును చూచుచున్నది.

**<u>అప్లికేషన్</u>**

జీవితపు వెలుగును ఆస్వాదించడానికి మనం అన్ని ప్రయత్నాలు చేద్దాం.

---

**17. ఆత్మ భూమి ముఖమును నూతనపరచును** **17వ రోజు**

---

**<u>కీర్తన 104:27-30</u>**

27 తగిన కాలమున నీవు వాటికి ఆహారమిచ్చెదవని ఇవన్నియు నీ దయకొరకు కనిపెట్టుచున్నవి

28 నీవు వాటికి పెట్టునది అవి కూర్చుకొనును నీవు గుప్పిలి విప్పగా అవి మంచివాటిని తిని తృప్తి పరచబడును.

29 నీవు ముఖము మరుగుచేసికొనగా అవి కలతపడును నీవు వాటి ఊపిరి తీసివేయునప్పుడు అవి ప్రాణములు విడిచి మంటి పాలగును.

30 నీవు నీ ఊపిరి విడువగా అవి సృజింపబడును అట్లు నీవు భూతలమును నూతనపరచుచున్నావు.

సృష్టి యొక్క మొదటి రోజున, పరిశుద్ధాత్మ నీటిపై చింతించాడు మరియు అదే ఆత్మ శీతాకాలం ముగిసినప్పుడు సృష్టికి కొత్త జీవితాన్ని ఇస్తుంది.దేవుని “కొత్త సృష్టి” అయిన సంఘానికి ఆత్మ జీవం మరియు శక్తిని కూడా అందిస్తుంది.

మానవజాతి చాలా ప్రకృతిని నియంత్రించడం నేర్చుకుంది, అయితే జీవితం మరియు మరణం యొక్క సమస్యలు ఇప్పటికీ దేవుని చేతుల్లో ఉన్నాయి.ఆయనను విస్మరించే, ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసే మరియు అతని ఉదారమైన బహుమతుల కోసం అరుదుగా కృతజ్ఞతలు తెలిపే ప్రపంచానికి ఆయన ఎంత ఉదారవంతుడు!

కాబట్టి మనం మనోధైర్యాన్ని కోల్పోం.16కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. (2కొరింథీయులు 4:16)

**<u>అప్లికేషన్</u>**

రోజురోజుకు మనల్ని పునరుద్ధరించినందుకు దేవునికి ధన్యవాదాలు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో మనల్ని మార్చిన లేఖనాలను గుర్తుంచుకోండి.

**18. మీరు ఎక్కడికి వెళ్లినా పరమాత్మ ఉంటాడు** **18వ రోజు**

**కీర్తన 139:7-8**

7 నీ ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును?

8 నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.

పరమాత్మ అన్ని చోట్లా ఉంటాడు, విశ్వం యొక్క ఏ మూల లేదా కోణం అతని నుండి దాచబడలేదు.దేవుని మహిమ పరలోకములో ఉంది; భూమ్మీద ఆయన శక్తి ఉనికి; నరకంలో ఆయన న్యాయం ఉనికి; మరియు తన ప్రజలతో ఆయన కృప యొక్క ఉనికి.

13 మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది. (హెబ్రీయులు 4:13)

**అప్లికేషన్**

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.(1 యోహాను 1:9).ఒప్పుకోవడానికి సమయం కేటాయించండి.

**19. యెహోవా ఆత్మ మెస్సీయపై ఉంది** **19వ రోజు**

**యెషయా 11:2-4**

2 యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు ఆత్మ అతనిమీద నిలుచును

3-4 యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును. కంటి చూపునుబట్టి అతడు తీర్పుతీర్చడు తాను వినుదానినిబట్టి విమర్శచేయడు నీతినిబట్టి బీదలకు తీర్పుతీర్చును భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగా విమర్శ చేయును తన వాగ్దండముచేత లోకమును కొట్టును తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును

మనము ఆత్మచేత నడిపించబడినప్పుడు, మనము ప్రభువు పట్ల భయభక్తులలో ఆనందిస్తాము. మన కళ్ళతో మనం చూసేదాన్ని బట్టి మనం తీర్పు ఇవ్వము లేదా మన చెవులతో ఏమి వింటున్నామో నిర్ణయించము.

మన జీవితంలో నీతి స్పష్టంగా కనిపించాలి.మత్తయి 5:20 -20శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను.

ప్రజలు మనపై ప్రభువు ఆత్మను చూడగలరా? మనం ఆత్మచేత నడిపించబడ్డామా?

**అప్లికేషన్**

6నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.(మత్తయి 5:6).మన ధర్మంలో మనం ఎలా ఉన్నాం?

## 20. ఆత్మ నేతృత్వంలోని ప్రణాళికలను అమలు చేయండి — 20వ రోజు

**యెషయా 30:1-3**

1 యెహోవా వాక్కు ఇదే –లోబడని పిల్లలకు శ్రమ పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా వారు నన్ను అడుగక ఆలోచనచేయుదురు నా ఆత్మ నియమింపని సంధిచేసికొందురు
2 వారు నా నోటి మాట విచారణచేయక ఫరోబలముచేత తమ్మును తాము బలపరచుకొనుటకు ఐగుప్తునీడను శరణుజొచ్చుటకు ఐగుప్తునకు ప్రయాణము చేయుదురు.
3 ఫరోవలన కలుగు బలము మీకు అవమానకరమగును ఐగుప్తునీడను శరణుజొచ్చుటవలన సిగ్గు కలుగును.

మన ప్రణాళికలన్నిటిలో దేవుడు ఈరోజు మనల్ని ఎలా చూస్తాడు?మనం మొండి పిల్లలమా?మొండితనం అంటే ఇతరులు మనల్ని ఒప్పించడానికి ప్రయత్నించినప్పుడు మన అభిప్రాయాలు, ప్రవర్తించే విధానం మొదలైన వాటిని మార్చడానికి నిరాకరించడం.

పాపాలు సాధారణంగా ఒంటరిగా నిలబడవు.ఒకరు కట్టుబడి ఉన్నప్పుడు, ఆలోచించిన ప్రణాళికను అమలు చేయడానికి మరియు పూర్తి చేయడానికి ఇతరులకు కట్టుబడి ఉండటం తరచుగా అవసరం.

భగవంతుడు లేని రక్షణ ఎక్కడ దొరికితే అది మన సిగ్గు, అవమానమే అవుతుంది.యెహోవాను తిరస్కరించడం ఒక పాపం, వేరొకదాన్ని నమ్మడం మరో పాపం.

**అప్లికేషన్**

నీ పనుల భారము యెహోవామీద నుంచుము అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును.(సామెతలు 16:3).

## 21. ఆత్మ దేవుని మాటలను సేకరించింది — 21వ రోజు

**యెషయా:34:16-17**

16 యెహోవా గ్రంథమును పరిశీలించి చదువుకొనుడి ఆ జంతువులలో ఏదియు లేక యుండదు దేని జతపక్షి దాని యొద్ద ఉండక మానదు నా నోటనుండి వచ్చిన ఆజ్ఞ యిదే ఆయన నోటి ఊపిరి వాటిని పోగుచేయును.
17 అవి రావలెనని ఆయన చీట్లువేసెను ఆయన కొలనూలు చేత పట్టుకొని వాటికి ఆ దేశమును పంచిపెట్టును. అవి నిత్యము దాని ఆక్రమించుకొనును యుగయుగములు దానిలో నివసించును.

దేవుని వాక్యాన్ని ఎలా గౌరవిస్తాము? దేవుని యొక్క పుస్తకం నుండి పరిక్షించండి మరియు చదవండి. ఇది ఒక శక్తివంతమైన ప్రకటన ?

ఎప్పుడు మరియు ఎలా మనము దేవుని జ్ఞానం గురించి కనుగొనవచ్చు? సామెతలు 2: 2-5 నా కుమారుడా, నా మాటలను అంగీకరించి, నా ఆజ్ఞలను నీయొద్ద దాచుకొనిన యెడల 2. జ్ఞానమునకు నీ చెవియొగ్గి హృదయపూర్వకముగా వివేచన నభ్యసించినయెడల 3. తెలివికై మొఱ్ఱ పెట్టినయెడల వివేచనకై మనవి చేసినయెడల 4.వెండిని వెదకినట్లు దాని వెదకిన యెడల

దాచబడిన ధనమును వెదకినట్లు దాని వెదకినయెడల 5. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు దేవునిగూర్చిన విజ్ఞానము నీకు లభించును.

**<u>అప్లికేషన్</u>**

దేని కోసం మీరు వెతుకుతున్నారో అది దేవుని వాక్యంలో పరిక్షించండి.

---

**22.యెహోవా ఆత్మను ఎవరు ఆదేశించారు?** **22వ రోజు**

---

**<u>యెషయా:40:13-14</u>**

13 యెహోవా ఆత్మకు నేర్పినవాడెవడు? ఆయనకు మంత్రియై ఆయనకు బోధపరచినవాడెవడు? ఎవనియొద్ద ఆయన ఆలోచన అడిగెను?

14 ఆయనకు వివేకము కలుగజేసినవాడెవడు? న్యాయమార్గమును గూర్చి ఆయనకు నేర్పినవాడెవడు? ఆయనకు జ్ఞానమును అభ్యసింపజేసినవాడెవడు? ఆయనకు బుద్ధిమార్గము బోధించినవాడెవడు?

దేవుని యొక్క మరో అంశం అతని గొప్ప జ్ఞానం. అతనికి భూమిలో ఎంత దుమ్ము ఉన్నదో తెలుసు, ఇంకా పర్వతాలు మరియు కొండలు ఎంత పెద్దవిగా ఉన్నాయో తెలుసు.

కానీ దానికంటే ఎక్కువ, దేవుడు ఆ జ్ఞానాన్ని ఉపయోగించడానికి జ్ఞానం కలిగి ఉంటాడు. దేవుడు చాలా తెలివైనవాడు, ఎవరూ యెహోవా యొక్క ఆత్మను దర్శకత్వం వహించలేదు; అతని కౌన్సిలర్ అతనికి బోధించలేదు.

దేవునికి ఎటువంటి , ఏ బోధన, ఏ ఉపాధ్యాయుడు, మరియు అతనికి అవగాహన మార్గం చూపించడానికి ఎవరూ అవసరం లేదు.

**<u>అప్లికేషన్</u>**

ఆత్మ ధన్యవాదాలు, ఒక ఉత్తమ కౌన్సిలర్ గా ఎప్పుడూ కలిగి వున్నందుకు.

---

**23. పవిత్ర ఆత్మను దుఃఖపరచవద్దు.** **23వ రోజు**

---

**<u>యెషయా:63:8-10</u>**

8 వారు నా జనులనియు అబద్ధములాడనేరని పిల్లలనియు అనుకొని ఆయన వారికి రక్షకుడాయెను.

9 వారి యావద్బాధలో ఆయన బాధనొందెను ఆయన సన్నిధి దూత వారిని రక్షించెను ప్రేమచేతను తాలిమిచేతను వారిని విమోచించెను పూర్వదినములన్నిటను ఆయన వారిని ఎత్తికొనుచు మోసికొనుచు వచ్చెను.

10. అయినను వారు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేయగా ఆయన వారికి విరోధియాయెను తానే వారితో యుద్ధము చేసెను.

దేవుని పవిత్రాత్మను ఎందుకు దుఃఖపరచకూడదు?

- దేవుడు మనకు రక్షకుడు.

• మనము బాధపడుతున్నప్పుడు అతను కూడా బాధపడతాడు.

• దేవదూత అనే ఉనికి ద్వారా మనలను కాపాడాడు. • తన ప్రేమ మరియు దయలో అతను మ లకు విమోచన కలిగించారు..

• అతను మనలను ఎత్తులో , మరియు మనలను ప్రతి రోజు మోస్తూవుంటారు.

**అప్లికేషన్**

మా జీవితంలో పవిత్ర ఆత్మను దుఃఖించగల విషయాలు ఏమిటి? మన హృదయాలను పరిశీలిద్దాం.

---

**24. మనలో పవిత్ర దేవతల ఆత్మను మన చుట్టూ ఉన్నవారు చూడగలుగుతారా? 24వ రోజు**

---

**దానియేలు: 4:8-9**

8 కడపట బెల్తెషాజరను నా దేవత పేరునుబట్టి బిరుదుపొందిన దానియేలను వాడు నా యెదుటికి వచ్చెను; పరిశుద్ధ దేవతల ఆత్మ అతనియందుండెను,కావున నేనతనికి నా కలను చెప్పితిని.

9 ఎట్లనగాశకునగాండ్ర అధిపతి యగు బెల్తెషాజరూ, పరిశుద్ధదేవతల ఆత్మ నీయందున్న దనియు, ఏ మర్మము నిన్ను కలతపెట్టదనియు నేనెరుగుదును గనుక నేను కనిన కలయు దాని భావమును నాకు తెలియ జెప్పుము.

కొన్ని ప్రకటనలు వున్నాయి దానియేలు గురించి దేవుని చెప్పిన చాలా విషయాలు ఎవరికి తెలియదు

• పవిత్ర దేవతల ఆత్మ అతనికి ఉంది (4: 8-9, 4:18, 5: 11,14)

• ఏ రహస్యం మీకు చాలా కష్టం కాదు (4: 9)

• దేవతల వంటి అంతర్దృష్టి మరియు గూఢచార జ్ఞానం కలిగి ఉన్నట్లు కనుగొనబడింది (5: 11,14).

మన చుట్టూ ఉన్న ప్రజలు ఏమి చేస్తారు? ఈ ప్రకరణము గురించి ఆలోచించండి. 1 కొరింతియులకు 9: 22-23 . ... ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్నివిధముల వాడనైయున్నాను.మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దానికొరకే సమస్తమును చేయుచున్నాను.

**అప్లికేషన్**

మనము ఎందుకు చేస్తాము ఏమి చేస్తాము? సువార్త కొరకు మనమేమి చేస్తున్నాం?

---

**25. దేవుని ఆత్మ లేదా ఆత్మ యొక్క వ్యభిచారమా? 25వ రోజు**

---

**హోషయా:4:12,5:4**

4:12 నా జనులు తాము పెట్టు కొనిన కఱ్ఱయొద్ద విచారణచేయుదురు, తమ చేతికఱ్ఱ వారికి సంగతి తెలియజేయును, వ్యభిచారమనస్సు వారిని త్రోవ తప్పింపగా వారు తమ దేవుని విసర్జించి వ్యభిచ రింతురు.

5:4 తమ క్రియలచేత అభ్యంతరపరచబడినవారై వారు తమ దేవునియొద్దకు తిరిగి రాలేకపోవుదురు. వారిలో వ్యభిచార మనస్సుండుటవలన వారు యెహోవాను ఎరుగక యుందురు.

వ్యభిచారం యొక్క ఆత్మ కలిగిన కొందరు యొక్క సంకేతాలు ...

• సృష్టికర్త కంటే కొన్ని సృష్టించిన జీవులను వారు సంప్రదించంటం.

• వారు దారితప్పి జీవిచటం
• వారు దేవునికి అవిశ్వాసులుగా వుండటం.
• వారి పనులు వారిని దేవుని వైపు తిరిగి రావడానికి అనుమతించవు
• వారు యెహోవాను గుర్తించరు

**<u>అప్లికేషన్</u>**

మనము పవిత్రాత్మ ద్వారా దారితీసిన కొన్ని సంకేతాలు ఏమిటి?

**26. కలలు కనడానికి మరియు దర్శనాలను చూడటానికి ఆత్మ మనకు సహాయం చేస్తుంది** **26వ రోజు**

**జోయెల్ 2:28-29**

28 "తరువాత, నేను ప్రజలందరిపై నా ఆత్మను కుమ్మరిస్తాను. మీ కొడుకులు మరియు కుమార్తెలు ప్రవచిస్తారు, మీ వృద్ధులు
కలలు కంటారు, మీ యువకులు కలలు కంటారు దర్శనాలను చూడండి.
29 నా సేవకులపైన, స్త్రీ పురుషులపైన కూడా, నేను వారిలో నా ఆత్మను కుమ్మరిస్తాను రోజులు.

మనం అడగవలసిన ప్రశ్నలు:
• మన పిల్లలు జోస్యం చెబుతారా?
• మనం వృద్ధులైతే, మనం కలలు కంటామా?
• మనం యవ్వనంగా ఉంటే, మనకు దర్శనాలు కనిపిస్తాయా?

సామెతలు 29:18 దర్శనము లేని చోట మనుష్యులు నశించుదురు గాని కాపాడువాడు చట్టం, అతను సంతోషంగా ఉన్నాడు.

ఆ సువార్త ఒక బహిరంగ దర్శనం, ఇది క్రీస్తును కలిగి ఉంది, ఇది వినయపూర్వకంగా ఉంటుంది పాపి మరియు రక్షకుని ఉన్నతపరుస్తాడు, ఇది జీవితంలో పవిత్రతను ప్రోత్సహిస్తుంది మరియు సంభాషణ: మరియు ఇవి ఆత్మను సజీవంగా ఉంచడానికి మరియు దానిని నిరోధించడానికి విలువైన సత్యాలు నశించిపోవడం నుండి.

**<u>అప్లికేషన్</u>**

మీ దర్శనాలు/కలలు ఏమిటి – అప్పుడు, ఇప్పుడు మరియు భవిష్యత్తు. దేవునికి కృతజ్ఞతలు మరియు వెతకండి.

27. ఆత్మ ప్రజలకు వారి అతిక్రమణ మరియు పాపం తెలియజేస్తుంది **27వ రోజు**

**<u>మీకా 3:8</u>**

కానీ నా విషయానికొస్తే, నేను శక్తితో, ప్రభువు యొక్క ఆత్మతో మరియు దానితో నిండి ఉన్నాను న్యాయము మరియు శక్తి, యాకోబుకు అతని అతిక్రమమును, ఇశ్రాయేలుకు అతని పాపమును ప్రకటించుటకు.

పాత నిబంధనలోని చాలా మంది ప్రవక్తల వలె, మీకా యొక్క పని పాపాన్ని బహిర్గతం చేయడం దేవుని ప్రజలు. మీకా తప్పుడు ప్రవక్తలను మందలించాడు, వారి అబద్ధాలు వారికి సులభతరం చేశాయి అవినీతి అధికారులు తమ దుర్మార్గాలను కొనసాగించడానికి.

దేశంలో ఒక ఆశ్చర్యకరమైన మరియు భయంకరమైన విషయం జరిగింది: ప్రవక్తలు తప్పుగా ప్రవచించండి, మరియు యాజకులు తమ స్వంత శక్తితో పరిపాలిస్తారు; మరియు నా ప్రజలు ప్రేమిస్తారు అలా జరగాలి" (యిర్మీ. 5:30-31).

ఏది సత్యమో, ఏది అబద్ధమో తెలియక తికమకపడుతున్నామా?

**<u>అప్లికేషన్</u>**

ప్రజలు మోసపోయే కొన్ని అబద్ధాలు ఏమిటి? మార్గదర్శకత్వం కోసం దేవుణ్ణి అడగండి.

---

**28. ఆత్మ మన మధ్య నిలిచియుండును. మనం భయపడవద్దు** **28వ రోజు**

---

**<u>హగ్గయి 2:5-9</u>**

5 'మీరు ఈజిప్టు నుండి వచ్చినప్పుడు నేను మీతో చేసిన నిబంధన ఇదే. మరియు నా ఆత్మ మీలో నిలిచి ఉంటుంది. భయపడకు.'

6 "సర్వశక్తిమంతుడైన ప్రభువు ఇలా అంటున్నాడు: 'కొద్దిసేపట్లో నేను మరోసారి వణుకుతాను ఆకాశం మరియు భూమి, సముద్రం మరియు పొడి భూమి.

7 నేను అన్ని దేశాలను కదిలిస్తాను, మరియు అన్ని దేశాలకు కావలసినది వస్తుంది, మరియు నేను ఈ ఇంటిని మహిమతో నింపుతాడు' అని సర్వశక్తిమంతుడైన ప్రభువు చెబుతున్నాడు.

8 'వెండి నాది, బంగారం నాది' అని సర్వశక్తిమంతుడైన యెహోవా అంటున్నాడు.

9 'ఇప్పటి ఇంటి వైభవం కంటే ఇప్పుడున్న ఇంటి మహిమ గొప్పది ఇల్లు,' అని సర్వశక్తిమంతుడైన ప్రభువు చెప్పాడు. 'మరియు ఈ స్థలంలో నేను శాంతిని ప్రసాదిస్తాను' అని ప్రకటించాడు సర్వశక్తిమంతుడైన ప్రభువు."

దేవుడు మెస్సీయ రాకడను మరియు దేవుని మహిమను మాత్రమే వాగ్దానం చేయలేదు భవిష్యత్తులో దేవాలయాలు, కానీ అతను కూడా శాంతి వాగ్దానం. "ఈ స్థలంలో" అనేది నగరాన్ని సూచిస్తుంది మెస్సీయ "శాంతి యువరాజు"గా పరిపాలించే జెరూసలేం.

నేడు యేసును విశ్వసించే వారు దేవునితో శాంతిని కలిగి ఉన్నారు (రోమా. 5:1).

అతని ప్రాయశ్చిత్త మరణం మరియు విజయవంతమైన పునరుత్థానం. వారు కూడా "శాంతి" ఆనందించవచ్చు
దేవుని" వారు క్రీస్తుకు లొంగిపోయి ఆయనపై పూర్తిగా విశ్వసిస్తారు.

**<u>అప్లికేషన్</u>**

మన భయాలు మరియు అభద్రతాభావాలు ఏమిటి? దాని ద్వారా ప్రార్థించండి.

## 29. శక్తి ద్వారా లేదా శక్తి ద్వారా కాదు, కానీ నా ఆత్మ ద్వారా **29వ రోజు**

**జెకర్యా 4:6**

6 కాబట్టి అతను నాతో ఇలా అన్నాడు: “జెరుబ్బాబెలుకు యెహోవా చెప్పిన మాట ఇది: ‘బలంతో కాదు. శక్తితో కాదు, నా ఆత్మ ద్వారా,’ అని సర్వశక్తిమంతుడైన ప్రభువు చెప్పాడు.

ఈ పదం సైనిక శక్తిని సూచిస్తుంది, ప్రజలు కలిసి ఏమి చేయగలరు, కానీ శేషానికి సైన్యం లేదు. "పవర్" అనేది వ్యక్తి యొక్క బలాన్ని సూచిస్తుంది, కానీ జెరుబ్బాబెల్ బలం క్షీణించడంలో సందేహం లేదు.

"నిరుత్సాహపడకండి!" ఉంది ప్రవక్త సందేశం. “ఒక సైన్యం చేయగలిగినదంతా చేయడానికి దేవుని ఆత్మ మనకు సహాయం చేస్తుంది ఎప్పుడూ చేయను!"

దేవుని పనిని చేయడానికి మనం మూడు మార్గాల్లో ప్రయత్నించవచ్చు:

- మన స్వంత బలం మరియు జ్ఞానాన్ని మనం విశ్వసించవచ్చు;
- మేము ప్రపంచంలోని వనరులను తీసుకోవచ్చు; లేదా
- మనం దేవుని ఆత్మ శక్తిపై ఆధారపడవచ్చు.

మొదటి రెండు విధానాలు విజయవంతం అయినట్లు కనిపించవచ్చు, కానీ అవి చివరికి విఫలమవుతాయి. మాత్రమే ఆత్మ యొక్క శక్తి ద్వారా చేసే పని దేవుణ్ణి మహిమపరుస్తుంది మరియు మంటలను సహిస్తుంది అతని తీర్పు.

**అప్లికేషన్**

మన నమ్మకాన్ని మనం ఎక్కడ ఉంచుతాము? పరిశీలిద్దాం.

## 30. ప్రవక్తల ద్వారా ఆత్మ మాట్లాడింది **30వ రోజు**

**జెకర్యా 7:12**

వారు తమ హృదయాలను చెకుముకిరాయిలాగా కఠినం చేసుకున్నారు మరియు చట్టాన్ని లేదా చట్టాన్ని వినరు సర్వశక్తిమంతుడైన ప్రభువు తన ఆత్మ ద్వారా అంతకుముందు పంపిన మాటలు ప్రవక్తలు. కాబట్టి సర్వశక్తిమంతుడైన ప్రభువు చాలా కోపంగా ఉన్నాడు.

ప్రభువుకు కోపం వచ్చింది. ప్రజలు ప్రభువు మాటలు వినరు. వాళ్ళు శ్రద్ధ వహించడానికి నిరాకరించింది; మొండిగా వెనుదిరిగి చెవులు మూసుకున్నారు (v.11).

ప్రవక్తల ద్వారా ఆత్మ ఏమి మాట్లాడింది...?

- నిజమైన న్యాయాన్ని నిర్వహించండి (v9)
- ఒకరిపట్ల ఒకరు దయ మరియు కరుణ చూపండి (v9)

- వితంతువులను లేదా తండ్రి లేనివారిని, విదేశీయులను లేదా పేదలను హింసించవద్దు(v9)
- ఒకరిపై ఒకరు చెడు పన్నాగం పన్న వద్దు (v9)

**<u>అప్లికేషన్</u>**

V9 నుండి మనం పశ్చాత్తాపపడవలసింది ఏదైనా ఉందా? ప్రభువును కోపగించకుము. మనము ఆత్మ చేత నడిపింపబడి శాంతితో జీవిద్దాం